Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 127 పేజీలు 8 వెల : 5 బుధవారం 05 నవంబర్ 2025






## ఏపికి మరోమారు వర్ష సూచన



## రైతులపై కపట ప్రేమలు మానండి

అమరావతి: రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హితవు పలికారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో చూడని అవినాశ్‌కి.. ఇప్పుడు రైతులపై అంత ఆకస్మికంగా ప్రేమ ఎందుకు.. వచ్చిందని ప్రశ్నించారు. ఈ మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిపై అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్‌కి రూ.50,000 చొప్పున అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. తమ ప్రభుత్వంలో రూ.104 కోట్ల 57లక్షల ఉల్లి రైతులకు లబ్ది చేకూరుతుందని వెల్లడించారు. ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ.1200 వెచ్చించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్
నందు సుమారు రూ.17 కోట్ల 22 లక్షల విలువ గల ఉల్లి పంటను కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం

పారిశ్రామిక అభివృద్ధికి అతి కీలకం

వచ్చే నెలలోనే ట్రయల్ రన్ నిర్వహిస్తాం

కేంద్రపౌరవిమానయాన మంత్రి రామ్మోహన్



విజయనగరం: ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం విమానాశ్రయం నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. విశాఖ అభివృద్ధిలో భోగాపురం కీలకం కానుందన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. మంగళవారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ పనులని రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగమాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఉత్తరాంధ్రా సంస్కృతికి ప్రతిబింభంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెలలో భోగాపురం విమానాశ్రయం నుంచి ట్రైయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీకాకుళం, భోగాపురంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు
ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో వచ్చే నెలలో జరగనున్న అంతర్జాతీయ సమ్మిట్‌లో భోగాపురం విమానాశ్రయ పరిసరాల్లో పలు పరిశ్రమల స్థాపనకు తగిన నివేదిక అందజేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ విమానాశ్రయంతో ఇక్కడ పారిశ్రామికంగా ఎంతగానో పురోగతి సాధిసతుందన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ



సాస్కి నిధులతో రోడ్ల పునర్నిర్మాణం

తోణమే పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్దరణ

నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి

అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్

2లో..

రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం



## మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

రైతులకు అందిన సాయంపై జగన్ ఆరా

రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ

సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది

కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్

2లో..

18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్కరైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్కరైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్కరైతు కూడా భయపడలేదు.



2లో..

## బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో 6న తొలి విడత పోలింగ్




2లో..

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి



2లో..

## సిగాచీ ఉల్లంఘనలపై హైకోర్టులో కేసు

కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారన్న కోర్టు



జూబ్లీహిల్స్‌లో

2లో..

## కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది

నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని హామీ

గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారన్న రేవంత్ రెడ్డి

తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరిగి గోడు చెప్పుకుంటోందన్న ముఖ్యమంత్రి

జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్

ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..?



2లో..

## విద్యార్థుల ఫీజులు కట్టలేని సర్కార్..

జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేస్తుందా?: కేటీఆర్

పింఛనర్లు రెండేళ్ల నుంచి బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. రేవంత్‌రెడ్డి నడుతున్నది సర్కారా.. బెదిరింపుల దర్బారా? కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారిని బెదిరించారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోతే జీతాల్లో 15 శాతం కోత పెడతా అంటున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించని రేవంత్ జీతంలో కూడా కోత పెట్టాలి కదా! ఒక్క ఛాన్స్ ఇవ్వండని మళ్లీ అడుగుతున్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం భ్రష్టుపట్టింది.



## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

## డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం

దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

2లో..



## డాక్టర్ ఇంట్లో భారీగా డ్రగ్స్

## వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం

దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది

149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం

అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..

# రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఈసి

న్యూఢిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్-2.. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను బీహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించిన పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారాలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## సిగాచీ ఉల్లంఘనలపై హైకోర్టులో కేసు

కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారన్న కోర్టు

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల ఘటనపై కలపాల బాబూరావు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సిగాచీ పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం కూడా ఇవ్వలేదని,

ఎన్నో ఉల్లంఘనలు జరిగినట్లు దర్యాప్తులో తేలిందని వివరించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీ ఎండీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మృతులు, బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. నిపుణుల కమిటీ నివేదికను విశ్లేషిస్తున్నామని అదనపు అడ్వొకేట్ జనరల్ రజనీకాంత్ తెలిపారు. 192 మంది ప్రత్యక్ష సాక్షుల నుంచి పోలీసులు వాంగ్మూలం సేకరించారు. సిగాచీ కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ సైతం ప్రమాదంలో చనిపోయారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకోనున్నారు' అని కోర్టుకు తెలిపారు. బాధితులకు రూ.కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు చెల్లించామని, కంపెనీ నుంచి మిగతా డబ్బులు వచ్చేలా చూస్తున్నామని ఏఏజీ వివరణ ఇచ్చారు. రెండు వారాల్లో సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని హైకోర్టు ఆదేశించింది.

## బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

పాట్నా: బిహార్ అసెంబ్లీ తొలిదశ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రంతో తెరపడింది. బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), ఆర్జేడీ, కాంగ్రెస్, జన్ సురాజ్, ఇతర పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రచారం చివరి రోజు సుడిగాలి పర్యటనలు సాగిస్తూ పోటీపోటీ ర్యాలీలు నిర్వహించారు. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో నవంబర్ 6 తొలి విడత పోలింగ్ జరుగనుంది. రెండో విడత పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు 'నమో యాప్' ద్వారా పార్టీ మహిళా కార్యకర్తలతో మాట్లాడారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో దగ్గరుండి తాను చూశానని, భారీ మెజారిటీతో ఎన్డీయే గెలుస్తుందని తాను చెప్పగలనని అన్నారు. 20 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. 'జంగిల్ రాజ్' టీమ్ ఘోరంగా ఓడిపోతుందని, ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

తొలి విడత ప్రచారం చివరిరోజున కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దర్భంగాలో ప్రచారం చేశారు. మోతిహారి, బేతియాలో రోడ్ షోలు నిర్వహించారు. లాలూ, రబ్రీ హయాంలో జంగిల్ రాజ్‌ను చూసిన ప్రజలు తిరిగి వారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఎన్నికల్లో నితీష్ ప్రభుత్వాన్ని మట్టికరిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మై-బిహిన్ మాన్ యోజన' ద్వారా జనవరి 14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30 వేలు కానుకగా అందజేస్తామని వెల్లడించారు. కనీస మద్దతు ధరతో పాటు బోనస్‌గా రేతులు క్వింటాలు వరికి రూ.300, గోధువులకు రూ.400 చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు.

## గచ్చిబౌలి కో లివంగ్ హాస్టల్‌లో దాడి

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు.

## డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

హైదరాబాద్: ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది: రేవంత్ రెడ్డి జోస్యం



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం



హైదరాబాద్: దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# గ్రామీణ రహదారుకలు మహర్దశ



హైదరాబాద్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది.. సాస్కి.. పథకం కింద ఆంధప్రదేశ్‌కు రూ.2వేల కోట్లు మంజూరు చేశారు.. ఈ నిధులను వినియోగించి గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మిం చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ , గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ ఉండదు అని స్పష్టం చేశారు..రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నిర్మాణం ప్రారంభమైన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ తప్పనిసరి.. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు జరిగినా, అవకతవకలు నమోదైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, బలమైన రహదారులు అందించడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. సాస్కి'పథకం ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు 'సాస్కి' నిధుల ఫలాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులకి పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు రూ.2 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఆజ్ఞాపించారు. రోడ్ల నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ అధికారులు పరిశీలించాలని హుకుం జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేశామని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఏపీలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించడానికి కేందప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చిందని వ్యాఖ్యానించారు. ఈ నిధులతో ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఈ క్రమంలో దెబ్బతిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీకి సాస్కి నిధులు సమకూరాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామని సూచించారు. ఈ నేపథ్యంలో సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉందని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దని మార్గనిర్దేశర చేశారు పవన్. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయొచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎప్పటికప్పుడు ఏపీలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తున్నాం. సాస్కి నిధులు విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే పక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది.



# విద్యార్థుల ఫీజులు కట్టలేని సర్కార్..

హైదరాబాద్: రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం



విజయవాడ: మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

## ఎపికి మరోమారు వర్ష సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో బుధవారం కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని సూచించారు.

# నోటి, గర్భాశయ అనుమానిత క్యాన్సర్ కేసులు గుర్తించాలి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 4**




గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆరోగ్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సహకారంతో ప్రతిరోజు అంటువ్యాధులు కానీ సర్వేను (ఎన్సిడి 4.0) నిర్వహించాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎన్. మహేశ్వర ప్రసాద్ తెలిపారు. మంగళవారం సి.బెళగల్ మండలం పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మెప్మా సిబ్బంది సహకారంతో ప్రతిరోజు ఎన్సిడి సర్వే ను నాణ్యతతో స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. స్క్రీనింగ్ చేసిన వారిలో నోటి, రొమ్ము మరియు గర్భాశయ అనుమానిత క్యాన్సర్ కేసులను గుర్తించాలని, సర్వే నాణ్యతతో నిర్వహించి లక్షణాలను జాగ్రత్తగా అడిగి, అనుమానత కేసులను నమోదు చేయాలని తెలిపారు. ఎన్సిడి సర్వే ను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ , కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి వారానికి ఒకసారి సర్వే పురోగతిని సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం ఉమ్మడి ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ నియంత్రణలో భాగంగా మండల పరిషత్ పాఠశాలలో మూడవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఫ్లోరోసిస్ వ్యాధులపై ప్రతి సంవత్సరం స్క్రీనింగ్ నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలకు, సామాజిక ఆరోగ్య అధికారులకు తెలిపారు. గ్రామంలో ఫ్లోరోసిస్ అనుమానిత కేసులు ఉంటే వారికి వైద్య నిర్వాహణ తరఫున కాల్షియం, విటమిన్ సి మరియు మల్టీ విటమిన్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఫ్లోరిసిస్ వ్యాధిని మినరల్ వాటర్ తాగడం వలన, కాల్షియం ఉన్న పాలు, అలా పదార్థాలు, ఒక కూరలు, రాగులను పుల్లటి పండ్లను తినడం వల్ల ఫ్లోరోసిస్ తగ్గుతుందని పోలకల్ ప్రాథమిక వైద్యాధికారి శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎస్ కె కన్సల్టెంట్ డాక్టర్, ఎంపీహెచ్వో, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తెర్నేకల్లు రాజు

**గువ్వల దొడ్డి వీరేష్ కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు నవంబర్ 4 మంగళవారం రూరల్**





ఎమ్మిగనూరు మండలం, గువ్వల దొడ్డి గ్రామంలో గత మూడు సంవత్సరముల నుండి అనారోగ్యంతో మంచాన పడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న మాదిగ వీరేష్ కుటుంబానికి మానవత్వంతో గోనెగండ్ల మండలం, అగ్రహార గ్రామం ఒలివ స్కూల్ కరస్పాండెంట్ తెర్నేకల్లు రాజు మంగళవారం ఆ కుటుంబాన్ని సందర్శించి మంచాన పడ్డ విరేసిన పరామర్శించి ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, కొంత ఆర్థిక సహాయం ను భార్య ఆరోగ్యమ్మకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆ కుటుంబ దీన హీన స్థితిని చూసి చలించిపోయారు. మానవతావాదులు స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని , ప్రభుత్వం వీరేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయనిధి ఒక అండ



**మాండ్రా.. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 4:**



నందికొట్కూరు నియోజకవర్గంకొత్తపల్లి మండలం వివిధ గ్రామాల లబ్ధిదారులకు రూ.430,743/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే గిత్త, మాండ్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. వెంకట్ లక్ష్మి కి 3,50,000/- రూపాయలు,సరస్వతి కి 55,000/- రూపాయలు,చెట్ల జయన్న కి 25,743/- రూపాయలుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి గ్రామ నాయకులు తో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. అన్నారు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు అన్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలియజేశారు.

# కూలినమిద్దె.. త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 4**



సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో సోమవారం కురిసిన వర్షానికి బోయ తిమ్మప్ప చెందిన మిద్దె కూలి పెను ప్రమాదం తప్పింది. బాధితుడు బోయ తిమ్మప్ప తెలిపిన వివరాల మేరకు తిమ్మప్ప కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో తన ఇంటి మిద్దెకు ఉపయోగించిన తాడి దెంతలు కూలి ఇంటి పై కప్పు భాగం పూర్తిగా దెబ్బతిని, రంధ్రంగా ఏర్పడిందని తెలిపారు. కుటుంబ సభ్యుల నిద్రిస్తున్న తలల భాగంలో మిద్దె కూలడంతో కుటుంబ సభ్యులకు పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. వర్షానికి దెబ్బతిన్నఇంటిని పునర్నిర్మించాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు. కూలిన మిద్దెను చూపిస్తున్న బాధితుడు బోయ తిమ్మప్ప.

# తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నాయకులు..

**:మాండ్రా.. ఎమ్మెల్యే గిత్తజయ సూర్య ఆధ్వర్యంలో**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 4:**



నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ కార్యకర్తలు వార్డు మెంబర్లు, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సమక్షంలో గ్రామ నాయకులు జప్రూల్లా , మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపు రెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 50పైగా కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాండ్ర శివానందరెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల నాయకులు వెంకటరెడ్డి, స్వామిరెడ్డి, బుచ్చిరెడ్డి, శేఖర్, రాధాకృష్ణ రెడ్డి, మారేన్న, మల్లయ్య, శివారెడ్డి, గ్రామ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# విద్యార్థుల అభివృద్ధి కోసం పల్లె ప్రియాంక సేవాసమితి ఉదాత్త కార్యక్రమం..

**భవిత స్కూళ్లకు విద్యా సామగ్రి పంపిణీ..**

**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూర్. 04**



నందికొట్కూరు భవిత పాఠశాలలో మంగళవారం పల్లె ప్రియాంక సేవాసమితి ు పూర విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులను కలుసుకున్నారు.

పిల్లల విద్యా అభివృద్ధికి అవసరమైన సామగ్రి మరియు ఉపయోగపడే వస్తువులను అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడు బంగ్లా, మిడుతూర్, గడివేముల, బీరువా మండలాల భవిత పాఠశాలలకు పలకలు, ప్లేట్లు, వాటర్ క్యాన్లు, టిఎల్ఎం మెటీరియల్, చాపలు, కుర్చీలు, బకెట్లు, బిందెలు వంటి వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శివరాముడు, వెంకటరావు, రామిరెడ్డి, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్, నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, భవిత టీచర్ రవిబాబు, విజయకుమారి, ఎంపీపీఎస్ పేట హెచ్ఎం భాస్కర్ పాల్గొన్నారు. భాస్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

విద్యార్థుల అభివృద్ధి కోసం పల్లె ప్రియాంక సేవాసమితి ఉదాత్త కార్యక్రమం..



ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూర్. 04

నందికొట్కూరు భవిత పాఠశాలలో మంగళవారం పల్లె ప్రియాంక సేవాసమితి ు పూర విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులను కలుసుకున్నారు.

పిల్లల విద్యా అభివృద్ధికి అవసరమైన సామగ్రి మరియు ఉపయోగపడే వస్తువులను అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడు బంగ్లా, మిడుతూర్, గడివేముల, బీరువా మండలాల భవిత పాఠశాలలకు పలకలు, ప్లేట్లు, వాటర్ క్యాన్లు, టిఎల్ఎం మెటీరియల్, చాపలు, కుర్చీలు, బకెట్లు, బిందెలు వంటి వస్తువులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శివరాముడు, వెంకటరావు, రామిరెడ్డి, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్, నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, భవిత టీచర్ రవిబాబు, విజయకుమారి, ఎంపీపీఎస్ పేట హెచ్ఎం భాస్కర్ పాల్గొన్నారు.

భాస్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపిస్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలుగా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్దాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది.

విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపోలో 3/11/25 మరియు 4/11/25 సోమ, మంగళవారం నాడు డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 4 మంగళవారం డిపోలోని నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులకు విరుద్ధంగా ఎంప్లాయిస్ యూనియన్ వారికి అనుకూలంగా నడుచుకుంటూ ఒకే యూనియన్ కు తొత్తుగా ప్రవర్తిస్తున్నందుకు డిపో కమిటీ రెండు రోజులు డిపో మేనేజర్ నిరంకుశ మొండివైఖరికి ఎర్రబెడ్జిలతో ఉద్యోగానికి వచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. డిపో మేనేజర్ఈ సందర్భంగా చర్చలకు పిలిచి మాట్లాడారు . కార్యక్రమం లో డిపో అధ్యక్షులు ఎస్ ఎం రఫీక్ కార్యదర్శి ముస్తాక్ డిపో గ్యారేజీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలైనా కొత్త చాటు వేయక డైవర్ కండక్టర్లను ఇబ్బంది కలుగుతుండటము వాస్తవమేనని పది రోజులలో కొత్త చాటు వేస్తామని హామీ ఇచ్చారు. ఎడిసి రాజు డిపో మేనేజర్ క ఏజెంట్గా పని చేస్తూ ఆన్ కాల్ డ్రైవర్లకు అనుకూలంగా ఉంటూ రెగ్యులర్ డ్రైవర్ కండక్టర్లకు విరుద్ధంగా మాట్లాడుతూ రెగ్యులర్ వారిని అన్యాయం చేస్తున్నట్లు చెప్పగా మేనేజర్ స్పందించి వారము పది రోజులలో అతని స్థానంలో ఇంకొక ఏడీసీని వేస్తామని హామీ ఇచ్చారు. వెహికల్ కండిషన్ మెరుగుపరచమని అడిగినను మెకానిక్ మహేశ్వర్ రెడ్డిని పనిచేయకుండానే హాజరు వేస్తూ అతనిని ఏఎంఎఫ్ ఆంజనేయులు డిఎం ఇద్దరు కలిసి అనుకూలంగా వ్యవహరిస్తున్నందుకు అతనిపై క్రమశిక్షణ చర్య తీసుకుంటామని డిపో మేనేజర్ పాటు అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ కూడా త్వరలోనే చర్య తీసుకుంటామని అన్ని వెహికల్ కండిషన్స్ ను సరి చేస్తామని ఎక్కడా పెళ్లారు కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ మంగళవారంలో ఎర్ర బ్యాడ్జిలతో కార్యక్రమం వాయిదా వేసినట్లుగా డిపో అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినందుకు %చీ వీ ఖ% ఎమ్మిగనూరు డిపో కమిటీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్ఎంఎస్ డిపో కార్యదర్శి ముస్తాబ్ అహ్మద్ తో పాటు గ్యారేజీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయం సాధించడంలో నేషనల్ మద్దూర్ యూనియను ఎమ్మిగనూరు డిపో సభ్యుల పాత్ర ఎంతైనా ఉందని వారందరికీ డిపో కార్యదర్శి కలసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని సభ్యులతో పాటుగా ఎమ్మిగనూరులో ఉన్న మీడియా మిత్రులకు, పత్రికా విలేకరులకు ధన్యవాదములు తెలిపారు .

# రాష్ట్ర స్థాయి పత్తి రైతుల సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం: ఏఐకేఎస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి నవంబర్ 4 మంగళవారం**



ఈనెల 18 19 తేదీలలో ఆదోనిలో జరుగు రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. అనంతరం అనంతరం పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళన ఆహ్వాన సంఘం కరపత్రాలను మంగళవారం రోజున సిపిఐ కార్యాలయం ముందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న పత్తి పంటను అత్యధిక శాతం సాగుచేస్తూపంటను, మిగిలిన భూమిలో ఇతర పంటలు ఉల్లి మిర్చి టమోటా వేరుశనగ కంది సజ్జ ఆముదం ఇతర పంటలు సాగు చేశారని అయితే ఈ సంస్థను ఖరీఫ్ సీజన్లో వర్షాలు ఆశాజనకంగా కురవడం ద్వారా రైతులంతా కూడా బ్యాంకుల్లో ప్రవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయం సాగు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పత్తి పంట రైతులు మరింత ఇబ్బందులు పడుతూ అధిక వర్షాలకు పత్తి పంట పొలాల్లోనే వదిలేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు తెలిపారు. కర్నూలు జిల్లాలోనే 2,25,969 హెక్టార్లలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, అయినా పెట్టిన పెట్టుబడి చేతికి రాక పత్తి రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ అప్పులు కట్టలేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో పత్తి రైతులను ఆదుకోవడానికి ఆదోనిలో ఈ నెల 18 19 తేదీల్లో రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళన సదుసును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదస్సును జయప్రదం చేయడానికి జిల్లా నుండి పత్తి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెప్పడం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏసీ జబ్బర్, మద్దిలేటి నాయుడు, మాలిక్, శాంతప్ప, బిజీ విరూపాక్షి, బీపీ వెంకటేష్, గిడ్డయ్య, ఇస్మాయిల్, కాజా, వీరేష్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలి

**అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

ఎమ్మిగనూరు నవంబర్ 04:- మంగళవారం అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు...మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు.. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా?? భోజనం రుచిగా ఉంటుందా?? సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా?? అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు?? భోజనం రుచిగా పెడుతున్నారని, సరిపోయినంత పెడుతున్నారని, క్యాంటీన్ శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ



లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది?? ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు?? కర్రీ సరిపోతుందా?? సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు...

# పెరవలి రంగనాథ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**పెరిగిన దేవాలయ హుండీ ఆదాయం.**

**కార్యనిర్వాహణాధికారి వీరయ్య.**

**మద్దికేర: ఉత్తేజిత న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయ హుండీ ను ఆదోని డివిజన్ తనిఖీ అధికారి వెంకటేష్, కార్యనిర్వహణాధికారి వీరయ్య,పాలక మండలి చైర్మన్ ఆర్ఆర్ రవికుమార్ ల ఆధ్వర్యంలో మంగళవారం రోజున లెక్కించారు.ఈ సందర్భంగా పెరవలి రంగనాథ స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి వీరయ్య మాట్లాడుతూ ఏడు నెలల అనంతరం హుండీను తెరచి లెక్కించగా 11,13,349 రూపాయల నగదు వచ్చిందని, అదేవిధంగా స్వామికి సమర్పించిన బియ్యం వేలం వేయగా 2247 కేజీలకు గాను 49,996 రూపాయలు వచ్చాయని ఆయన తెలియజేశారు.గత ఏడు నెలల క్రితం లెక్కించిన హుండీకు నేడు లెక్కించిన హుండీకు 51,189 రూపాయల ఆదాయం పెరిగిందని కార్యనిర్వహణ అధికారి వీరయ్య తెలియజేశారు. భక్తుల ద్వారా స్వామి వారికి పెరిగిన ఆదాయాన్ని రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కోమండూరి రంగనాథ ఆచార్యులు,పాలకమండి సభ్యులు నెట్టికంటయ్య,వెంకటగిరి స్వామి,లక్ష్మీదేవి, మహాలక్ష్మి, ఈశ్వరమ్మ,శ్రీనివాసులు,మద్దికేర నాగప్ప, బోయిని గోపాల్,గ్రామ పెద్దలు, ప్రజలు,ఆలయ సిబ్బంది,సేవకులు,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి మరలను ఏర్పాటు చేసే భూములను పరిశీలించిన- జెసి

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

: బేతంచేర్ల మండలంలోని గాలి మరలు ఏర్పాటు చేసే ఆరు గ్రామాలను జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్,మంగళవారం పరిశీలించారు.ఏకోరన్ సంస్థ ఆధ్వర్యంలో విండ్ పవర్ ప్రాజెక్ట్ అమలు సర్వే,భూ సంబదిత అంశాలు స్థల సరిహద్దులు గ్రామాలలో జరుగుతున్న పనులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు.గ్రామాల ప్రజలకు ప్రాజెక్ట్ ప్రయోజనాలను ఆయన వివరించారు.సంబదిత అధికారులకు అవసరమైన సూచనలు సూచించారు.ఈ కార్యక్రమంలోఆర్డిఓ నరసింహులు,తాసిల్దార్ నాగమణి,ఆర్ఐ హేమంత్ రెడ్డి,వీఆర్వోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహాయాగ మహోత్సవం

**శ్రీ కృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో పాల్గొనేందుకు ఎమ్మిగనూరుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మరియు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారికి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 4 మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించారు.బి అనంతరం వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో అట్టహాసంగా నిర్వహించిన హనుమత్ సహిత సుబ్రహ్మణ్య హెూమములు, చండీ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి వేదాశీస్సులు అందజేసి ప్రసాదాలు వితరణ చేశారు.

# పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు, జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు నవంబర్ 04: మంగళవారం పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.ఎమ్మిగనూరు పరిధిలో నగర శివార్లలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందించి స్లాట్ బుకింగ్ లో వస్తున్న సాంకేతిక సమస్యలు, తేమ శాతం వంటి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.పత్తి తేమశాతం (మాయిశ్చరైజేషన్) 20 శాతం వరకు సీసీఐ కొనుగోలు చేయాలని ఇప్పటికే లేఖ రాశాం. ప్రస్తుతం 12% వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. 13% నుండి 14% తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని సూచించాం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# సాంకేతిక విద్యను విద్యార్థులు ఉపయోగించుకోవాలి - డీఈవో జనార్దన్ రెడ్డి

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



మారుతున్న కాల అనుగుణంగా నేటి విద్యార్థులకు సాంకేతిక విద్యను ఉపయోగించుకోవా లని జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి,అన్నారు. మంగళవారం పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నంత పాఠశాలను సందర్శించారు.దాత కెవి సుబ్రహ్మణ్యం,సహకారంతో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను డీఈవో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోరామకృష్ణ, విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి,జిల్లా అధ్యక్షులు శివనాగిరెడ్డి,ఎంఈఓలు సోమశేఖర్, అబ్రహం,పాఠశాల కమిటీ సభ్యులు గుండ గోపాల్,మద్దిలేటి స్వామి,మధు మోహన్ రెడ్డి,మాణిక్యం,మల్లికార్జున,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలేష్, ఉపాధ్యాయులు శ్యాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏ.ఓ మల్లేష్ కుమార్



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 4**

రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ రైతు సేవా కేంద్రం 2 పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేసినటువంటి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్మదలుచుకున్నవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇన్చార్జి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఒక ఎకరంనకు పది క్వింటాల ప్రకారం పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా నవంబర్ చివరి తేదీ లోపు 60 శాతం పత్తిని, డిసెంబర్ 1వ తేదీ నుండి మిగిలిన పత్తిని కొనుగోలు చేస్తారని రైతులకు తెలిపారు. పత్తికి మద్దతు ద్వారా 8010 నుండి 8100 రూపాయల వరకు ఉందని, పత్తిలో 8 నుండి 12 శాతం కన్నా తేమ ఎక్కువగా ఉన్నట్లయితే ఆ పత్తిని కొనుగోలు చేయడం జరగదని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున స్లాట్ బుక్ చేసుకోవాల్సిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జిని సంప్రదించవలసిందిగా తెలిపారు. అనంతరం సి.బెళగల గ్రామం నందు క్షేత్రస్థాయిలో కంది పంటలను పరిశీలించారు. ప్రస్తుతం కంది పూత, పిందే దశలో ఉందని, పురుగులు పూత, పిందే దశలో కాయల రంధ్రాలు చేసి గింజలను తింటూ కాయ నుండి మరొక కాయ ఆశిస్తుందని, దాని నివారణ కొరకు ఒక లీటర్ నీటికి క్లోరోఫైరీఫాస్ 2.5 ఎం.ఎల్ నీటికి లేదా ఎసిఫేట్ 1.5 గ్రామ్ లేదా డెల్టా మైత్రిని 0.9 ఎం.ఎల్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ శిరీష, విఏఎ ఆసిఫ్, అనిత, శాలిని, ఎంపిఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు

# టిప్పర్... టెర్రర్







## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
## ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
## ప్రమాదంలో 19మంది మృతి
## పులువురికి తీవ్ర గాయాలు
## క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు
## మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రంగారెడ్డి రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.



**ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి**
**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

రంగారెడ్డి:చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



**ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు**

రంగారెడ్డి చేవెళ్ల సమీపంలో 19 మందిని కబళించిన రోడ్డు ప్రమాదం..పలు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఇద్దరు చిన్నారులకు తల్లిద్రండులను దూరం చేసి అనాథలుగా మార్చింది. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బండప్ప, లక్ష్మి మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల ఒంటరిగా మిగిలిపోయారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ప్రమాదంలో ఓ బాలుడి తల్లి చనిపోగా తండ్రికి గాయాలయ్యాయి. బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గచ్చిబౌలిలో చదువుకుంటున్న ఓ యువతి ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చిందని.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రమాదం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు.

**నడుములోతు కంకరలో కూరుకుపోయిన టీచర్**
**హుటాహుటిన నిమ్స్‌కు తరలింపు**

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. కంకర లోడు

ఒక్కసారిగా బస్సుపై పడిపోవడంతో పలువురు మృతిచెందారు. మరికొందరు కంకర కింద కూరుకుపోయి తీవ్రగాయాలతో నరకయాతన అనుభవించారు. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది. వారు బయల్దేరడం ఆలస్యం కావడంతో వేరే బస్సులో వచ్చి ప్రమాదం నుంచి బయటపడ్డారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌కు తరలించారు.

**రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం**
**మృతుల కుటంబాలకు 2లక్షల సాయం ప్రకటన**

న్యూఢిల్లీ,నవంబరు3 (ఆర్‌ఎన్‌ఎ): తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

**బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి**
**బంధువులకు శవాలు అప్పగింత**

రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బందువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

**అంతా క్షణాల్లో జరిగిపోయి**
**బస్సు ప్రమాద ఘటనపై కండక్టర్ రాధ**

రంగారెడ్డి చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాలను శోకసంద్రంలో ముంచేసింది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ బస్సు కండక్టర్ రాధ ఆ భయానక ఘటనను కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు. కండక్టర్ రాధ మాట్లాడుతూ.. అంతా క్షణాల్లో జరిగిపోయిందన్నారు. టిప్పర్ చాలా వేగంగా వస్తున్నదని నేను, మా డ్రైవర్ గమనించాము. డ్రైవర్ బస్సును కిందకు తిప్పే ప్రయత్నం చేశాడు.. అలా చేయకపోయి ఉంటే ఇంకా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయేవారని చెప్పారు. చిట్టేపల్లి దగ్గర ఒక మహిళ బస్సులో ఎక్కింది. వికారాబాద్ దగ్గర ముగ్గురు పోలీసులు ఎక్కారు, తరువాత వారు దిగిపోయారు. అందరూ సంతోషంగా తమ పనులకెళ్లడానికి బయల్దేరారు. ఒక్క క్షణంలోనే అంతా చిద్రం అయిపోయింది. ఆ తర్వాత ఏమైందో గుర్తులేదని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లోపల కలిగిన పరిస్థితులను రాధ వర్ణిస్తూ.. డ్రైవర్ వెనుక కూర్చున్న వాళ్లపై చాలా కంకరాళ్లు పడ్డాయి. నేను పక్కకు పడిపోయాను. ఓ వ్యక్తి నన్ను లాగి కాపాడాడు. తల నుంచి రక్తం కారుతుండడంతో నా చున్నీతో నేనే కట్టుకున్నానని వివరించారు. డ్రైవర్ దస్తగిరి చాలా మంచివాడు. డ్రైవింగ్‌లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉండేవాడు. నన్ను అక్కా అని పిలిచేవాడు. ఇవాళ మధ్యాహ్నం రమ్మని అడిగితే 'రాలేను అక్కా' అన్నాడు. అంతలోనే ఇంత పెద్ద విషాదం జరగడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే వెనుక వస్తున్న వాహనాలు, జేసీబీ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొన్నాయని, బస్సు, టిప్పర్ వాహనాలను పక్కకు తొలగించి గాయపడిన వారిని బయటకు తీయడం జరిగినట్లు రాధ వివరించారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం**
**అధికారులను ఆదేశించిన సిఎస్**

హైదరాబాద్,నవంబరు3 (ఆర్‌ఎన్‌ఎ): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడ ప్రాంతంలో నేడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .రామకృష్ణారావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్య సాయం కోసం హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అంబులెన్స్ లను అందుబాటులో ఉంచి బాధితులను ఆదుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి, రవాణాశాఖ అధికారులు,పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**బస్సు ప్రమాదం నుంచి బయపడ్డ యువకుడు**

రంగారెడ్డి చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో తాండూరు మండలం గౌతపూర్‌కు చెందిన బాలప్పొల్ల వినయ్ కుమార్(30) అనే యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వినయ్‌కుమార్ హైదరాబాద్ సన్ సిటీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సెలవుదినం కావడంతో ఇంటికి వెళ్లాడు. సోమవారం విధులకు హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. డ్రైవర్ వెనుక భాగంలోని ఆరో సీట్లో కూర్చున్నాడు. క్షణాల వ్యవధిలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఆయన.. అప్రమత్తమై కిటికీలోంచి బయటకు దిగినట్లు చెప్పారు. తన ముందు సీట్లో కూర్చున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు, పక్కన కూర్చున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు వివరించాడు. యువకుడు ప్రాణాలతో బయటపడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

---------

**చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం**
**అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది**
**స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి**
**అధికారులతో సమిక్షించిన మత్రి పొన్నం**

హైదరాబాద్ చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.



**ప్రమాద ఘటనపై ప్రజల ఆగ్రహం**
**ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీసిన జనం**

రంగారెడ్డి: చేవెళ్ల మండలంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాలయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేకసార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పినా నిరక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థానికులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం హృదయాలను కలిచివేస్తుంది. బస్సు, టిప్పర్ వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం**

అమరావతి: రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం

ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

**ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం**
**ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం**

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు



నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.



# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.

ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.

స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే







# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు ఆడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొడిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టి పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.



# తిన్నా షుగర్ పెరగదు..!



దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ – 5 కప్పులు, బియ్యం – 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు – 6

పిస్తా పొడి – 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ – 1/4 స్పూన్, బాదం పప్పులు – 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 – 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి – కప్పున్నర, ఓట్స్ – కప్పు, ఖర్జూరాలు – 20, పాలు – 1/4 కప్పు, నెయ్యి – టేబుల్ స్పూన్, యాలకుల పొడి – 1 టీస్పూన్, తెల్ల నువ్వులు – 1/4 కప్పు, కొబ్బరి పొడి – 1/4 కప్పు, తేనె– 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు – 1 కప్పు, గోధుమ పిండి – 1/2 కప్పు, సేమియా – 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ – 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ – 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి –1/4 స్పూన్, ఉప్పు – చిటికెడు, బేకింగ్ పౌడర్ – 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ – 2 చిటికెలు, వెన్న – 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ – 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు – 1 కప్పు, నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్, నీళ్లు – 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూం% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది




# ప్రపంచకప్ మనదే..

## చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు



ముంబయి: భారత మహిళల క్రికెట్‌లో సువర్ణాధ్యాయం లిఖితమైంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం దక్కింది. తొలిసారి టీమ్‌ఇండియా ప్రపంచకప్ ను ఒడిసిపట్టుకుంది. అత్యంత ఆసక్తిగా జరిగిన మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు అదరగొట్టింది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో చిత్తుచేసింది. దీంతో మైదానంలోని ఆటగాళ్లతో పాటు, టీవీ, మొబైల్ తెరలకు అతుక్కుపోయిన అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ ఉద్విగ్న క్షణం కోసం ఏళ్లతరబడి ఎదురుచూసిన భారతావని ఒక్కసారిగా పులకించిపోయింది. సెమీస్‌లో సూపర్ విక్టరీతో ఫైనల్‌లో అడుగుపెట్టిన భారత్.. ఫైనల్‌లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. అనెరి డెర్క్‌సెన్ (35), తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షెఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు.




### షెఫాలీ, దీప్తి దూకుడు..


ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్‌కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్‌లో షెఫాలీ అర్ధ శతకం (49 బంతుల్లో) అందుకుంది. తర్వాత జెమీమాతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది షెఫాలీ. సెంచరీ దిశగా సాగుతున్న ఆమెను అయబొంగా వెనక్కి పంపింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం అందించారు. మ్లాబా బౌలింగ్‌లో కౌర్ క్లీన్‌బౌల్డ్ అయింది. అమన్‌జ్యోత్‌ను డి క్లెర్క్ ఔట్ చేసింది. దూకుడుగా ఆడిన రిచా ఘోష్ అయబొంగా వేసిన 49 ఓవర్‌లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది. రిచా ఘోష్ (34బీ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్‌జ్యోత్ కౌర్ (12) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

### బౌలింగ్‌లోనూ అదరగొట్టిన దీప్తి శర్మ, షెఫాలీ..

భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్‌కు 51 పరుగులు చేసింది. తజ్మిన్‌తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్‌జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్‌గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్‌ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దీంతో దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్‌తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షెఫాలీ బౌలింగ్‌లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. స్వల్ప తేడాతో మారిజానె కాప్ (4)ను సైతం షెఫాలీ వర్మ ఔట్ చేసింది. 23వ ఓవర్ తొలి బంతికి రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి కాప్ వెనుదిరిగింది. దీంతో ఆ జట్టు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్తి బౌలింగ్‌లో ఔటైంది. దీంతో ఆ జట్టు 148 పరుగులకు సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్‌లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు 96 బంతుల్లో కెప్టెన్ లారా శతకం చేసింది. అనంతరం వోల్వార్ట్ దీప్తి బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది. అనంతరం మరో 26 పరుగులు చేసి సౌతాఫ్రికా చివరి మూడు వికెట్లు కోల్పోయి 246 పరుగులకు ఆలౌటైంది.




# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.

## ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్





ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

## పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ

## విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా




ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి

## కథ పాతదే అయినా.. జాతర కొత్తది




అభిమానులకు రవితేజ మాస్ జాతర

ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు.

లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.

కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది.

## రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల




నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.

## బిగ్ బాస్ హౌస్‌లో తనూజ మీదే అందరి ఫోకస్..



బిగ్ బాస్ సీజన్ 9లో తనూజ మీదే అందరి ఫోకస్ ఉందని చెప్పొచ్చు. ఎందుకంటే ఇప్పటికే తనూజ టాప్ 5కి పక్కా అనే సంకేతాలు ఉన్నాయి. వాటికి తోడు ఆమె హౌస్ లో ప్రతి విషయాన్ని పెద్దది చేస్తుందనే టాక్ కూడా ఉంది. అదేంటి హౌస్ లో కంటెస్టెంట్స్ ని ఇబ్బంది పెడితే వాళ్లను బయటకు పంపిస్తారు కదా అంటే తనూజ విషయంలో అది వేరేలా ఉంది. ఆల్రెడీ సీరియల్ యాక్టర్ గా తనూజకి మంచి ఫాలోయింగ్ ఉంది. అదే కాకుండా హౌస్ లో ముందు వారాల్లో ఆమె మంచిగా ఆడింది. ఏదో ఒక విధంగా తనూజని పోక్ చేస్తూ.. ఐతే ఈమధ్య రేషన్ మేనేజర్ గా తనూజ తరచు గొడవలకు కేంద్ర బిందువు అవుతుంది. హౌస్ లో ఆమె అంటే పడని వాళ్లు.. అంటే ఆమెను ఏదో ఒక విధంగా బ్యాడ్ చేయాలని అనుకునే వారు ఉన్నారు. వారు వచ్చి ఏదో ఒక విధంగా తనూజని పోక్ చేస్తూనే ఉన్నారు. అది తెలియకుండా తనూజ కూడా ఇష్టం వచ్చినట్టు అరిచేస్తుంది. తనూజ రేషన్ మేనేజర్ గా ఉండటం వల్ల కిచెన్ దగ్గర ప్రతి రోజు కాదు కాదు ప్రతి పూట గొడవ అన్నట్టు ఉంది. మాధురి విషయంలో గొడవ అయ్యిందని ఆమె ప్లేస్ లో తనూజని రేషన్ మేనేజర్ గా ఉంచారు. ఐతే ఇప్పుడు తనూజ కూడా రేషన్ మేనేజర్ గా చాలా కండీషన్స్ పెడుతుంది. రీసెంట్ గా సంజన అన్నం తింటుంటే ఆమె తనకు తెలియకుండా వడ్డించుకుంది అని గొడవ చేసింది. ఈ విషయాలన్నీ తనూజకి కచ్చితంగా మైనస్ అవుతున్నాయి. ఊపుతో ఆమె సీజన్ విన్నర్ అయినా.. ఐతే తనూజకి ఆల్రెడీ ఒక స్టాండర్డ్ ఫాలోయింగ్ వచ్చేసింది. ఆమెనే మెజారిటీ హౌస్ మెట్స్ కార్నర్ చేయడం పై బయట ఇంకా ఎక్కువ సింపతీ వస్తుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,